విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 08 జనవరి 2025 8 పేజీలు

పరిశ్రమల స్థాపనతో ఉత్పాదకత పెంపు

- జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు
- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు
- కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పరిశ్రమల స్థాపనతో ఉత్పాదకత పెరుగుతుందని తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పరిశ్రమలు, పంచాయతీరాజ్, డ్వామా, డిఆర్‌డిఏ, ఆర్డబ్ల్యూఎస్‌లలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ మార్గ నిర్దేశం చేశారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. నిబద్ధతతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అధికారులకు సూచించారు. విత్తనాలతో డీజిల్ ఉత్పత్తి చేసే పరిశ్రమ కొరిశపాడులో రూ.245.66 కోట్లతో నిర్మిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. 500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కర్లపాలెం మండలంలో రూ.120కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటు కానున్నదని,800 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. చీరాల ఇండస్ట్రియల్ క్లస్టర్‌లో రూ.10కోట్లతో వైద్య రంగానికి అనుబంధమైన యూనిట్ స్థాపనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇప్పటివరకు 36వేల 100 దరఖాస్తులు రాగా, 2,649 మందికి యూనిట్లు మంజూరు చేశామన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల విద్యుత్ కనెక్షన్‌ల సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 45,482 విద్యుత్ కనెక్షన్లు పరిశ్రమల కేటగిరీలో ఉండగా,ప్రస్తుతం 8,265 కనెక్షన్లను సర్వే పూర్తి చేయడంపై ఆరా తీశారు. సర్వేలో జాప్యం ఉండరాదని ఆదేశించారు. పొదుపు మహిళల జీవనోపాధి పెంచడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లగ్ పత్ దీది పథకం కింద మహిళలకు విస్తృతంగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. బ్యాంక్ రుణాలు, స్త్రీ నిధి రుణాల పంపిణీలో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. సంఘాల్లోని మహిళల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెట్‌ను వేదికగా కల్పించాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా ప్రజలందరికీ వారి ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకునిరావాలన్నారు. పల్లె పండుగ పనులు త్వరగా పూర్తిచేసి, జనవరి నెలాఖరులో ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోలని కలెక్టర్ చెప్పారు. జిల్లాకు 656 పనులు మంజూరు కాగా

మిగతా 2 లో ...

ఐదవ తేదీలోపు చెల్లించాలి

వేతనాల చెల్లింపుపై అంగన్‌వాడీల వినతి

విశాలాంధ్ర - బాపట్ల : అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గౌరవ వేతనాలు బిల్లులు ప్రతి నెల 5వ తేదీలోపు చెల్లించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిత, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్‌లు అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి, కలెక్టర్ వెంకట మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా గ్రామీణ పట్టణ మురికవాడల్లో గర్భవతులు, బాలింతలు ఆరు ఏళ్ళలోపు పిల్లలకు సేవలు చేస్తూ నేటికీ అంగన్‌వాడీ వర్కర్స్, గౌరవ వేతనంతో బతుకుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు

మిగతా 2 లో ...

ఫిబ్రవరి 6,7,8,9 తేదీల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు 4 లో..

పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీనివాస్ ప్రసాద్

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2021-22 క్రింద మండలానికి 405 పక్కా గృహాలు మంజూరు అయ్యాయి. ఒక్కో గృహానికి లక్ష ఎనభై వేల రూపాయలు లబ్ధిదారులకు మూడు విడుదలకు అందజేస్తారు. మండలంలోని పడమర గంగవరం, పొట్లపాడు గ్రామాలలో మంగళవారం హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. వివిధ నిర్మాణ దశలో ఉన్న గృహాలు అన్నిటినీ పరిశీలించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నారా లేదని అధికారులు వారిని అడగడం జరిగింది. లబ్ధిదారులు కూడా తొందరగా పక్క గృహాలను పూర్తి చేసుకోవాల్సిందిగా వారికి తెలియజేశారు. వీరి వెంట హౌసింగ్ డీఈ నిరీక్షణ రావు, మండల ఇన్చార్జి బి.మనోహర్ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్ మరియాదాసు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు 3 లో..

దారి దోపిడి ముఠా అరెస్ట్

- జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు
- నలుగురి నిందితులపై రౌడీషీట్ ఓపెన్
- డీఎస్పీ రామాంజనేయులు

విశాలాంధ్ర - బాపట్ల : జల్సాలకు అలవాటు పడి రైళ్లల్లో దొంగతనాలు, అర్ధరాత్రులు దారి దోపిడిలకు పాల్పడుతున్న దొంగల ముఠాను బాపట్ల రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశంలో డీఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని ధనలక్ష్మి రైస్ మిల్లు వద్ద నుంచి ప్రకాశం జిల్లా మద్దిపాడుకు చెందిన రావూరి వాసు వరి పొట్టును లారీలో లోడు చేసుకుని తీసుకొని వెళుతుండగా బాపట్ల పొన్నూరు రోడ్లులోని కొండుబోట్లవారిపాలెం క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుకు అడ్డుగా బారికేడ్లు పెట్టి లారీని ఆపారన్నారు. వారి వద్ద ఉన్న కత్తితో దాడి చేసి అతని వద్ద ఉన్న నగదు మైబైల్ ఫోన్ తీసుకుని పరారైయ్యారన్నారు. గాయపడిన వాసు బాపట్ల ఏరియా వైద్యశాలకు వెళ్లగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా బాపట్ల పట్టణంలోని రైలు పేటకు చెందిన షేక్ మదార్, ఉప్పరపాలెంకు చెందిన చేగుడి ఆనంద్ బాబు, రైలుపేటకు చెందిన మహమ్మద్ ఇక్బాల్, శాంతినగర్‌కు చెందిన షేక్ బషీద్‌లు ఈ ఘటనకు పాల్పడినట్లు గుర్తించామన్నారు. వీరిపై నిఘా ఉంచగా దొంగిలించిన మొబైల్ ఫోన్‌ను పట్టణంలో ఓ షాపులు అమ్ముతుండగా పట్టుకుని అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. నలుగురు ముద్దాయిలపై చీరాల, బాపట్ల, తెనాలి, బాపట్ల పట్టణం, వేటనాలెం, చీరాల 1వ పట్టణ, పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసులు నమోదైయ్యాయని తెలిపారు. నలుగురుపై రౌడీషీట్ ఓపెన్ చేయనున్నట్లు తెలిపారు. బాపట్ల సబ్‌డివిజన్ పరిధిలో నేరాలు అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని డీఎస్పీ తెలిపారు.

ఎస్పీ తుషార్‌డూడీ అభినందన

అర్ధరాత్రి దారిదోపిడికి పాల్పడిన ముఠాను రెండు రోజుల వ్యవధిలో అరెస్టు చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ తుషార్‌డూడి అభినందించారు. కేసు చేధనలో డీఎస్పీ రామాంజనేయులు సారథ్యంలో విశేష ప్రతిభ కనపరచిన రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె.శ్రీనివాసరావు, ఎస్సై ఎం.శ్రీనివాసులు, పోలీసు కానిస్టేబుల్‌ను అభినందించారు.

ఇట్టా వెంకట్రావు కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందజేసిన మంత్రి

విశాలాంధ్ర-ఒంగోలు : విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన ఇట్టా వెంకట్రావు కుటుంబానికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం నాడు తూర్పు నాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో రూ.5 లక్షల పరిహారం అందజేశారు. కొండపి నియోజకవర్గం చిర్రికూరపాడుకు చెందిన ఇట్టా వెంకట్రావు గతేడాది అక్టోబర్ 1న విద్యుత్ షాక్‌కి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి డోలా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించి రూ. 5 లక్షల పరిహారం మంజూరు జేసింది. ఈ చెక్కును నేడు మంత్రి డోలా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు గొట్టిపాటి, డోలాకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మాజీ ఎంపీటీసీ లక్ష్మీ నరసయ్య సంస్మరణలో వామపక్ష నాయకులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్లకు చెందిన మాజీ ఎంపీటీసీ, సిపిఐ నాయకులు పిల్లి లక్ష్మీనరసయ్య సంస్మరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, కనిగిరి మండల సిపిఐ కార్యదర్శి జిపి రామారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్, నాయకులు పి.బాల నర్సయ్య, ప్రభుత్వ న్యాయవాది ధర్నా సి.రామారావు, దళిత మహాసభ నాయకులు ధర్మాసి పెద్దన్న, పందిటి ఏసేబు, నాయకులు, ఎద్దు నగేష్, టెంట్ హౌస్ రాము, దర్జీల సంఘం సంఘం మాజీ అధ్యక్షులు పి.చిన్న, బీఎస్పీ వినుకొండ నియోజక వర్గ ఇంచార్జ్ మిరియాల కొండయ్య, నాస్తిక సమాజం విజయవాడ జిల్లా ప్రతినిధి కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఐదవ తేదీలోపు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం కనీస వేతనం అంగన్వాడీలకు అమలు చేయాలని, అంగన్వాడీ లకు యాప్‌ల భారం తగ్గించాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధర లకు అనుకూలంగా ప్రభుత్వం పనికి తగిన వేతనం అందించాలన్నారు. అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని,ప్రజా సాధికార సర్వేలో ఉద్యోగి అనే నమోదును తక్షణమే తొలగించాల న్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్‌కి వర్తింప చెయ్యాలన్నారు. అంగన్వాడికి సెంటర్‌కి సంబంధం చిన యాప్‌లన్నీ కలిపి ఒక్క యాప్‌గా సవరించాలని,విధులలో చని పోయిన వర్కర్స్‌కు హెల్పర్స్‌కి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియ ఇవ్వాలని, రూ.20 వేలు మట్టి ఖర్చులు తక్షణమే అందించాలని కోరారు.ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అను బంధం) బాపట్ల జిల్లా కన్వీనర్ యస్.వాణిశ్రీ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ ప్రధాన డిమాండ్స్‌ను బాపట్ల జిల్లా ఇన్ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న పాల్గొన్నారు.

శరవేగంగా గన్నవరం బ్రిడ్జి పనులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : గన్నవరం బ్రిడ్జి గత పది సంవత్సరాలుగా నిలిచిపోయి ఉండటంతో ప్రజలు వర్షం వచ్చిందంటే గన్నవరం గల్లోపల్లి గుమ్మల కర్ర, నాగులవరం తదితర ప్రాంతాలకు వెళ్లేటువంటి ప్రజలకు చాలా దగ్గర ప్రాంతమైన ఈ వైపుగా వెళ్లేందుకు వీలుగా ఉంటుంది ఈ బ్రిడ్జి ప్రజలకు పూర్తయినట్లయితే సౌకర్యవంతంగా సమయాన్ని తగ్గించుకొని త్వరగా తన స్వగ్రాముల చేరేందుకు వీలు ఉంటుంది గత ఎమ్మెల్యేలు కేవలం వారి అవసరాలను చూసుకొని వెళ్లిపోయారే తప్ప ప్రజల ప్రయోజనాలను ఆలోచించిన దాఖలాలేదు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి చొరవతో గన్నవరం బ్రిడ్జిని సరవేగంగా పూర్తి చేస్తున్నారు ఈ బ్రిడ్జి పూర్తి అయినట్లయితే పై గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా సమయం తక్కువలో గ్రామాలకు చేరుకోచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనె ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, బొబ్బ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, పాతకోటి వెంకటరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి కనిగిరి ఎమ్మెల్యే ఆ గ్రామాల ప్రజల తరపున కి కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-పిసిపల్లి : 2024 -25 సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చునని ఎంపీడీవో ప్రభాకర్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల తర్వాత లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తొలుత బ్యాంకు లింకేజీతో సబ్సిడీ రుణాలను వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. సబ్సిడీ రుణాల కోసం బీసీలు నేటి నుంచే దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించుకునేందుకు దరఖాస్తులను స్వీకరిచనున్నారు.

వీటితో పాటు రూ.8 లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు. 19వ తేదీ వరకు ఆయా గ్రామ సచివాలయాలలో దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తుదారులు ఓబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం మినీ డైరీ మోడ్రన్ పవర్ లాండ్రి ఆటో టాటా ఏస్ వెదురు బుట్టల తయారీ సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు. పీసు పల్లి మండలానికి బీసీలకు 19 యూనిట్లు ఈబీసీలకు 15 యూనిట్లు మంజూరయ్యాయని వాటి వివరాలు గ్రామ వార్డ సచివాలయాలలో అందుబాటులో ఉంటాయని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పిసిపల్లి : రైతు సోదరులందరూ పంటలలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని మురుగమ్మి మరియు ముద్దపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేపించుకోవాలని కేవైసీ చేసుకోవాలని ప్రస్తుతం వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అప్రమత్తంగా ఉండాలి తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తద్వారా కాయ పరిమాణం బాగా వచ్చి మంచి నాణ్యత కలిగి వస్తుందని రైతులకి తెలియజేశారు అలసందలో కూడా సస్యరక్ష చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు సాయి ప్రియ సాయిచరణ్ రైతులు పాల్గొన్నారు.

బీరువా బహుకరణ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడు గ్రామానికి చెందిన దాత కరిచేటి నరసింహారావు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంగళవారం బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా నరసింహారావు ను ప్రధానోపాధ్యాయులు డి వి ఎల్ నరసింహారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య ఉపాధ్యాయులు ఓబుల్ కోటేశ్వరరావు స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా రెజ్లింగ్ పోటీలకు గెలాక్సీ క్లబ్ క్రీడాకారుడు

విశాలాంధ్ర-చీమకుర్తి: ఆల్ ఇండియా రెజ్లింగ్ పోటీలకు చీమకుర్తి గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడు మేకల ఉమా మహేశ్వరరావు ఎంపికైనట్లు చీమకుర్తి పట్టణానికి చెందిన ఉమామహేశ్వర రావు 2025 జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలో గురు కాశీ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు ఎంపీ కావడం జరిగిందని గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ కోచ్ వెంకట్ తెలియజేశారు.

పీఎఫ్ లోన్ క్లోజర్స్ వెంటనే మంజూరు చేయాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లాలో జిల్లా పరిషత్ కార్యాలయంలో పీఎఫ్ బకాయిలు మంజూరు చేయాలని జిల్లా డిప్యూటీ కార్యనిర్వాహణాధికారి బాలమ్మకు ప్రకాశం జిల్లా తరపునుంచి వినతి పత్రం అందజేయడం జరిగింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కర్ర వెంకటరావు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న పీఎఫ్ బకాయిలు, పిఎఫ్ ఖాతా సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ అధ్యక్షులు దేవ సహాయం, రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొరాబర్తిన జాలరామయ్య, పల్లె కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉత్పాదకత పెంపు

(మొదటిపేజీ తరువాయి)

కేవలం 260 పనులు మాత్రమే పూర్తి కావడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు.సంక్రాంతి నాటికి పనులు పూర్తి కావాలన్నారు. జిల్లాలోని అన్ని పంచాయితీలలో 3,133.63 కిలోమీటర్ల పొడవున అంతర్గత రహదారులు ఉన్నాయని చెప్పారు.అందులో సిసి రోడ్లు 1,144.61 కిలోమీటర్ల మేర నిర్మించినట్లు వివరించారు.మరో 74.22 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు.మార్చి నెలాఖరునాటికి మరో 45.78 కిలోమీటర్ల దూరం సిసి రోడ్ల నిర్మాణానికి అధికారికంగా మంజూరు చేస్తామన్నారు.చీరాల వాడరేవు నుంచి సూర్యలంక వరకు తీరం వెంబడి గ్రామాలను అనుసంధానిస్తూ సిసి రోడ్డు నిర్మించాలన్నారు.పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.రోడ్ల నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలన్నారు.సముద్ర తీరం వెంబడి రహదారిని అభివృద్ధి చేస్తే పర్యాటకంగా ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తుందన్నారు.పనులు లేవని బాపట్ల జిల్లా నుంచి నిరుపేదలు వలసలు వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ చెప్పారు.ముఖ్యంగా పేదరికంలో ఉన్న ఎస్టీలందరికీ జాబ్ కార్డులు జారీ చేసి వారికి ఉపాధి చూపాలన్నారు.654 సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా,కేవలం 239 రోడ్లు మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు.రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు పని కల్పించాలన్నారు.గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు జరగాలంటే ఉపాధి హామీ పథకం ద్వారా సాధ్యమన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.సురక్షితమైన తాగునీరు ప్రతి గృహానికి పంపిణీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు.జిల్లాలో 3,64,788 గృహాలు ఉండగా, 1,48,361 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఉన్నాయని, మిగిలిన 2,16,427 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ క్రమంలో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రూ.587.55 కోట్ల నిధులు జిల్లాకు విడుదల అయ్యాయన్నారు.1,420 పనులు చేయడానికి ఈ నిధులు మంజూరు కాగా, రూ.38.76 కోట్లతో 325 పనులు మాత్రమే పూర్తి చేయడంపై ఆరా తీశారు.మిగిలిన నిధులు వినియోగానికి ప్రత్యేక అనుమతి పొందేలా ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు.

నిధులు రాగానే కృష్ణ బ్యారేజీ, ఎన్ఎస్‌పి, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నుంచి నీటిని ప్రతిరోజు,ప్రతి గృహానికి సరఫరా చేయడం లక్ష్యం అన్నారు.406 సామాజిక మరుగుదొడ్ల నిర్మించాలని లక్ష్యం కాగా, 211 పూర్తి చేయగా, 86 పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన 109 సామాజిక మరుగుదొడ్ల నిర్మాణ ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని లేకుంటే తక్షణమే నిర్మించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర - ఒంగోలు : పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా పురుష అభ్యర్థులు 267 మంది అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించారని జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు కానిస్టేబుల్ నియామక పక్రియలో భాగంగా జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన పురుష అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి పరీక్షలు మంగళవారం జిల్లా పోలీసు మైదానంలో దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహణ క్రమంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, బయోమెట్రిక్, ఎత్తు, ఛాతీ కొలత వంటి ఫిజికల్ మెజర్‌మెంట్‌లు చేయబడతాయని, దేహదారుఢ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఆధునిక కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో పకడ్బందీగా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. మంగళ వారం 361 మంది అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షలకు హజరయ్యారు. వీరిలో 267 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. అభ్యర్థులు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వారు సూచనల మేరకు కాల్ లెటర్‌లో తెలిపిన అన్ని ధ్రువీకరణ పత్రాలతో పాటు గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించిన ఒక సెట్టు జిరాక్స్ కాపీలు తో హాజరుకావాలని జిల్లా ఎస్పీ సూచించారు. అప్పీల్ చేయదలచిన అభ్యర్థులు 10-01-2025 తేదీన జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో తమ అప్పీల్ అందించవచ్చును. ఎవరైతే కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను ఆధారంగా చేసుకుని టెస్టులకు హాజరవ్వాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా పరీక్షలలో పాల్గొనవల్సిందిగా తెలియజేయడమైనది. ఈ ఈవెంట్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్య నారాయణ, డీటీసీ సీఐ షమీముల్లా, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి,షైక్ ఖాసీం, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

‘పేస్’లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు : మెషిన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్: ఆవిష్కరణలు, అనువర్తనాలపై ప్రముఖ విద్యాసంస్థకు చెందిన వ్యక్తిచే అవగాహన సదస్సు ఒంగోలులోని స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఐటీ చదువుతున్న విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్ మరియు కంప్యూటర్ విజన్: ఆవిష్కరణలు మరియు అనువర్తనాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్.వీ.ఆర్ అండ్ జె.సి కళాశాలకు చెందిన ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో మెషిన్ లెర్నింగ్ మరియు కంప్యూటర్ విజన్ టెక్నాలజీలు ప్రపంచాన్ని ఏ విధంగా మలుస్తున్నాయి. ఈ రెండు సాంకేతిక రంగాల సమ్మేళనం ఎన్నెన్ని కొత్త ఆవిష్కరణలకు కారణమౌతుందో, కంప్యూటర్ విజన్ ద్వారా డిజిటల్ ఇమేజెస్ మరియు విడియోలను విశ్లేషించి మెషిన్ లెర్నింగ్ మోడళ్ల సహాయంతో ఏ విధంగా అనువర్తనాలను అభివృద్ధి చేయగలమో వివరించారు. అనేక ఇతర రంగాలలో మెషిన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్ టెక్నాలజీలు విస్తృతంగా ఉపయోగపడుతున్నాయో విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండ్ డాక్టర్ ఎం. శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ మరియు కంప్యూటర్ విజన్‌లో పట్టు సాధించడం ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు త్వరితగతిన సాధించగలరని వివరించారు.

పేదల సొంతింటి కల సాకారం చేయలేని ప్రభుత్వాలు

ఒంగోలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బీఆర్ గౌస్

విశాలాంధ్ర-ఒంగోలు : గడిచిన 10 సంవత్సరాల కాలంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పేదవారికి గృహాలు అందించటంలో తీవ్రంగా విఫలం అయ్యాయని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బి.ఆర్ గౌస్ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక చింతల దగ్గర 90 శాతం నిర్మాణం పూర్తయి దాదాపు ఏడు సంవత్సరాలు పాటు నిరుపయోగంగా పడి ఉన్న టిడ్కో ఇళ్ల వద్దకు కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీఆర్ గౌస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం టిడ్కో కట్టడాలను పరిశీలించి, నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కో చైర్మన్ వద్దండి మల్లికార్జునరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు ఉంగరాల శ్రీను, యువజన కాంగ్రెస్ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు రాయపాటి గిడియన్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేటి మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దండుప్రోలు ప్రసాద్, షేక్ కరీం భాషా, షేక్ ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

‘క్విస్ ఫెస్ట్-2025’ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 7,8,9 తేదీల్లో జరిగే క్విస్ ఫెస్ట్ 2025ను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు క్విస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సూర్య కల్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.శ్రీగాయత్రి తెలిపారు. క్విస్ ఫెస్ట్ 2025 పోస్టర్‌ని కళాశాలలో మంగళవారం ఆవిష్కరించారు. కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఏటా ఫెస్ట్‌ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది నేషనల్ లెవెల్‌లో జరగుతుందని, వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. రివైవ్, రీ యూజ్, రీ సైకిల్ అనే కాన్సెప్ట్ తో పర్యావరణహితంగా ప్రాజెక్టులు, పేపర్ ప్రజంటేషన్స్, క్విజ్, టెక్నికల్ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పాటల పోటీలు, డ్యాన్సులు, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారికి జ్ఞాపికలు, నగదు బహుమతి, ప్రశంస పత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వైవి. హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ డి. సమీర్ కుమార్, ఫెస్ట్ కో - ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

‘కంది’లో మారుకా మచ్చల పురుగు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు సాగు చేసిన కందిలో మారుకా మచ్చలు పురుగు ఆశించినదని దానిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని ఈదర, పూరిమెట్ల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కంది పైరు లో మారుకా మచ్చల పురుగు ఆశించినదని దాని నివారణకు ఫ్లూబెండ మైడ్ రెండు గ్రాముల మందును లేదా ఏమోమెక్టిన్ బెంజోయేట్ నాలుగు గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. వరిలో కాండ తోలుచుపురుగు గమనించినదని దాని నివారణకు కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాముల మందును లేదా క్లోరాంట్రినేల్లిప్రోల్ మూడు గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏలు త్యాగరాజ, అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని చిన్న ఉల్లగల్లు, బసవాపురం గ్రామాలలో మంగళవారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో జరిగిన భూములు ఎక్కువగాను తక్కువగాను నమోదైనటువంటి భూములరైతులు మీ దగ్గర ఉన్న ఆధారాలతో రెవెన్యూ సదస్సులో అర్జీ అందజేస్తే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ రెవెన్యూ గ్రామ సభలో మ్యుటేషన్, చుక్కల భూములు, పేర్లు మార్పులు చేర్పులకు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి వి ఎస్ ఆర్ మూర్తి, మండల సర్వేయర్ సిహెచ్ కోటంరాజు, వీఆర్వోలు ఎం పెద్దన్న, ఎస్ నాగేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసరావు, దేవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు దరఖాస్తులు చేసుకోవాలి

ఎంపీడీవో నాసర్ రెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : 2024-25 సంవత్సరానికి సంబందించిన బీసీ కార్పొరేషన్‌లో ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు ఈ నెల 8వ తేదీ నుంచే దరఖాస్తులు చేసుకోవాలని దోర్నాల ఎంపీడీవో నాసర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యా లయంలో విలేకరులతో మాట్లాడాతూ మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏస్, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దోర్నాల మండలానికి బీసీలకు 23 యూనిట్లు, ఈబీసీలకు 11 యూనిట్లు మంజూ రయ్యాయని, వాటి వివరాలు సచివాలయాల నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

స్కీం వర్కర్లకి రూ.26 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : స్కీమ్ వర్కర్లకు, అంగనవాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయా, ఆశ వర్కర్స్, ఈవోవిలకు వారికి నెలకు వేతనం రూ.26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మంగళవారం వెలిగండ్ల మండలం పులికుంట్ల గ్రామంలో స్కీం వర్కర్ల ఐక్యవేదిక సమావేశంలో మండల సీఐటీయూ కార్యదర్శి రాయల మాలకొండయ్య మాట్లాడుతూ పని భద్రత లేదని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ బిల్లు ఇవ్వాలనికోరుతూ స్కీం వర్కర్ల ఐక్యవేదిక కమిటీని ఎన్నుకోవడం జరిగినది, కన్వీనర్గా రాయల ఆదిలక్ష్మి, కో కన్వీనర్ పోరెడ్డి పద్మను ఎన్నుకోవడం జరిగినది.

పంటల బీమా సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని బింగినపల్లి మరియు మూలగుంటపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. సుధాకర్ మాట్లాడుతూ రైతులు పి ఎం ఎఫ్ బి వై పథకం కింద వరి పంటకు బీమా చేయించుకోవటానికి ఈ నెల 15 వరకు పొడిగించడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేసినారు. ఈ నేపథ్యంలో పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవలసినదిగా కోరారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సిఆర్పి వెంకటరమణ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం గురించి మరియు జిగురు అట్టలు,లింగాకర్షణ బుట్టలు గురించి రైతులకు అవగాహన కల్పించినారు. తదుపరి వరిలో క్షేత్ర పరిశీలన చేయడం జరిగినది ముఖ్యంగా చల్లటి వాతావరణం వల్ల అగ్గి తెగులు మరియు ఆకు ముడత గమనించడం జరిగినది అగ్గి తెగులు నివారణ కొరకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరానికి, ఆకు ముడత నివారణకు క్లోరిపైరిపాస్ 20 ఇ సి 500 మి లీ ఎకరానికి పిచికారి చేసుకొనవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జహీర్ గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రీ లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

మన గుడి..మన బాధ్యత

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : జై శ్రీరాం.. జై హనుమాన్..జై భారత్ స్మరణ మిన్నంటింది. కషాయ జెండా రెపరెపలాడింది. దారులన్నీ కేశరపల్లికే ఉరకలేయగా అశేష జనవాహినితో సభా ప్రాంగణం సంద్రాన్ని తలపించింది. స్వామీజీలు శంఖాలు పూరించి సభను ప్రారంభించగా హిందూ ధర్మ పరిరక్షణ ప్రతిజ్ఞ, అఖండ దీపారాధన, సాంస్కృతిక కార్యక్రమాల సమాహారంతో నభూతో నా భవిష్యతి అనేలా విజయ వంతమైంది. మన గుడి. మన బాధ్యత అని ప్రతి గొంతు నినదించింది. మందుబెండను లెక్క చేయక మదిమదిలో ధర్మ నినాదం పరిడవిల్లింది. యర్రగొండపాలెం నియోజకవర్గ విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు పాల్గొని శ్రీశ్రీశ్రీ శివస్వామి రాధా మనోహర్ దాస్, కరాటే కళ్యాణి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురేంధ్వరి, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లతో ముచ్చటించారు.

ఫిబ్రవరి 6,7,8,9 తేదీల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు

- ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్

విశాలాంధ్ర-ఒంగోలు : అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర 22 మహాసభలను శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6,7,8,9 తేదీలలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.కరుణానిధి, పి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభల కరపత్రాలను మంగళవారం ఎస్వికెపి కాలేజీ ఆవరణలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ కరుణానిధి, ప్రభాకర్లు మాట్లాడుతూ పాలకవర్గ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగత పెరిగిపోతుందని, యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి వారు విమర్శించారు. దేశంలో ప్రతిరోజు 40 నుంచి 45 నిరుద్యోగుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని నేషనల్ క్రైమ్ రిపోర్ట్ లు చెబుతున్నాయని వారు తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి ప్రాథమిక హక్కులుగా రాజ్యాంగంలో గుర్తించినప్పటికీ విద్యా వైద్యం వ్యాపారమయం చేస్తున్నారని, యువతకు ఉపాధి అవకాశాలు లేవని వారు తీవ్రంగా మండిపడ్డారు. 22వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సమగ్ర యువజన విధానం, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం, నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి కల్పించాలని, డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని, ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీని నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని వారు డిమాండ్ చేశారు. వివిధ సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమకార్య చరణ రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ రామాంజి, స్టాలిన్, బెంజిమెన్, సన్నీ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్కి మోటర్ ప్రదానం

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్కూల్ నందు నీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కనిగిరి రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగారెడ్డి 10000 రూపాయలు చంపుపై మోటర్ను ప్రధానోపాధ్యాయులు పద్మావతి కి అందజేశారు. మంగళవారం కనిగిరిలోని మోడల్ స్కూల్ నందు 550 మంది విద్యార్థులు చదువుతున్నారు వారికి మరుగుదొడ్లు నందు నీరు లేక విద్యార్థులు బయటకు వెళ్లి యూరిన్ పోవలసి వస్తుంది దీనిని గమనించిన మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగారెడ్డిని అడగగా పదివేల రూపాయలు అందజేశారు. దీనితోపాటు అయితా సుబ్బయ్య మరో నాలుగు వేల రూపాయలు ఇవ్వగా 15 వేల రూపాయలతో మోటర్ కొని పాఠశాలకు అందజేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న సింగారెడ్డిని ప్రధానోపాధ్యాయులు పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ రమణయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జ్యోతి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు 2500 రూపాయలతో పెన్నులు విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న దాత సింగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రెవెన్యూ సదస్సులలో అర్జీలకు 45 రోజుల్లో పరిష్కారం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రెవిన్యూ సదస్సులలో ఇచ్చిన ప్రతి అర్జీకి 45 రోజుల్లో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలములోని నాగంపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలలో జరిగిన విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని భూ బకాసురుల నుండి ప్రజల భూములను కాపాడేందుకు ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో భూములను స్థలాలను భూకబ్జామ్ చేసి అర్హులైన పేర్లను ఆన్లైన్లో తొలగించి రెడ్ మార్కులు పెట్టి ప్రజలను ఇబ్బందులు గురి చేశారని సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారి మీద భూ గ్రాబింగ్ చట్టం ద్వారా కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఏ ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తుందో ప్రజలు గమనించాలని కోరారు. తహసీల్దార్ ఆవుల సురేష్ మాట్లాడుతూ సదస్సులలో ఇచ్చిన అర్జీ లాంటివి పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బాబురావు, నాయకులు తాటి రెడ్డిడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాశిరెడ్డి జవ్వాజిభాషపతి నాయుడు భీమాంజనేయరెడ్డి స్థానికము వెంకటేశ్వర్ రెడ్డి ముమ్మా కాటమరాజు పిసుకుదేవ్ కిలారు బొంతయ్య ఆర్ఐ మండల సర్వే వీఆర్వోలు అర్జీదారులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-తర్లుపాడు : ఎస్టీయు మండల అధ్యక్షుడు కసిటి వెంకట జగన్ బాబు, కార్యదర్శి ఎస్కె నజీర్ అహ్మద్ల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని హైస్కూల్ స్థాయిలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా మండల కేంద్రమైన తర్లుపాడు లోనిస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షు, కార్యదర్శులు సంయుక్తంగా మాట్లాడుతూ ఎస్టియు టీచర్స్ సహకారంతో అందజేస్తున్న స్టడీ మెటీరియల్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ ఏడాది మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశలకనుగు నంగా వెలగాలని వారు హితవు పలికారు. స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఈఏడాది మంచి ర్యాంకులు సాధించాలని వారు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షులు కసెట్టి వెంకట జగన్ బాబు, కార్యదర్శి ఎస్కె నజీర్ అహ్మద్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన ఆహారం

– అన్న క్యాంటీన్‌ను సందర్శించిన టీడీపీ జనసేన నాయకులు

విశాలాంధ్ర – చీరాల : పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, టీడీపి వాణిజ్య విభాగం కార్య దర్శి శ్రీరామ్ రమేష్‌లు అన్నారు. మంగళవారం చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశా నుసారం చీరాలలోని అన్న క్యాంటీన్‌ని జనసేన, టీడీపీ పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు ఆహారం అందించేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందన్నారు. పేదలకు భోజనం ఏర్పాటు చెయ్యడమే కాదు పర్యవేక్షణ కూడా చేస్తున్నామని మంగళవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్లో ఫుడ్ క్వాలిటీ ఎలా ఉంది. అందరికీ సక్రమంగా భోజనం అందుతుందా లేదా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, క్యాంటీన్ నిర్వహణ ఎలా ఉందని పరిశీలించామన్నారు. చిన్నచిన్న నిర్వహణ లోపాలు ఉన్నప్పటికీ వాటిని సరిచేసుకోమని సిబ్బందికి సూచించామన్నారు. గత ప్రభుత్వం నిరంకుశంగా ఈ పథకాన్ని ఆపివేయడం ఎంత దుర్మార్గమో, అలాగే ఆ పథకాన్ని తిరిగి పునఃప్రారంభించటం మంచి పనని,ఈ పథకాన్ని తిరిగి ప్రారంభించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో చీరాల మండల ఆర్యవైశ్య అధ్యక్షులు అచ్యుత శ్రీనివాసరావు, పాలవలస శ్రీనివాస్ వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గుద్దంటి రమేష్, ఎంజీసీ మార్కెట్ కమిటీ మెంబర్ తడవర్తి కొండలు, క్లాత్ మార్కెట్ కమిటీ మెంబర్ మేడూరి శ్రీనివాసులు, కామదేను కాంప్లెక్స్ నెంబర్ శ్రీరామ్‌రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర – వేమూరు : రైతుల భూ సమస్యల పరిష్కా రం కోసమేప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహసీల్దార్ సుశీల తెలిపారు. మంగళ వారం పోతుమర్రు గ్రామంలో పులిచింతలపాలెం రెవిన్యూకు సంబంధించి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. అపరిష్కృతంగా ఉన్నటువంటి భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఇప్పటివరకు మండల గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులో 197 అర్జీలు రాగా 106 అర్జీలు పరిష్కరించబడ్డా యన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి,రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, రైతులు ఉన్నారు.

శనగ, పొగాకులో లద్దే పురుగు నివారణ చర్యలు

విశాలాంధ్ర – యద్దన పూడి : రైతులు శనగ, పొగాకులో లద్దే పురుగు నివారణకు తగ్గిన చర్యలు తీసుకో వాలని వ్యవసాయ శాఖ అధికారి ఎన్. మేరమ్మ అన్నారు.మండలంలోని తను బోద్దువారి పాలెం, మున్నంగివారి పాలెం, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.పొగాకు, శనగ,మిర్చి పంటలను పరిశీలించారు. రైతులు అధికారుల సిఫారసు మేరకు శనగ పైరులో రబ్బరు లద్దే పురుగు నివారణ కొరకు ఎమమెక్టిన్ బెజోయేట్‌ను ఒక ఎకరానికి 100 గ్రాములు 100 లీటర్ల నీటిలో కలుపుకుని పైరు పైన పిచికారి చేయాలన్నారు. అధికారుల సూచనలు సలహాల మేరకు తగిన మందు లను వాడి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమ ంలో వ్యవసాయ శాఖ అధికారులు సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర – అద్దంకి : ప్రతి రైతు తాను సాగు చేసిన పంట లకు ఈ పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని మం డల వ్యవసాయ అధికారి కొర్ర పాటి వెంకటకృష్ణ తెలిపారు.మంగళవారం మండలంలోని గోవాడ,చిన్న కొత్త పల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యాన శాఖ అధికారి దీప్తి మాట్లాడుతూ మిరపలో రసం పీల్చు పురుగుల నివారణకు వేప నూనె పిచికారి చేసుకో వాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

చీరాల రూరల్ : రబీ సీజన్లో పంట సాగు చేసిన రైతులందరూ వివరాలను ఈ పంట లో నమోదు చేసుకోవాలని చీరాల మం డల వ్యవసాయ అధికారి ఐ.సుమతి అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండలంలోని గవినివారిపాలెం, వాడరేవు గ్రామంలలో నిర్వహించారు. మినుము,మిర్చి పొలాలను క్షేత్ర స్థాయిలో సందర్శించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రమ్య,రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నష్టాల ఉబిలో జూట్ రైతులు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని యనమ దల, చింతపల్లిపాడు, అనంతవరం, చిలుకూరి వారిపాలెం, పొలూరు, పూనూరు తదితర గ్రామా లలో జూట్ పంటను రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. ఈ ఏడాది జూట్ పంట వలన నష్టం వస్తుందని, ఎకరానికి సుమారు రూ.40 వేలు వరకు ఖర్చైతే, దిగుబడి మాత్రం 4 లేదా 5 క్వింటాలు మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర లేకపోవడంతో వ్యాపారస్తులు క్వింటా రూ.6 వేలకు మాత్రమే పలుకుతుందని, నల్ల బంగారంగా పిలవబడే ఈ పంటను పశ్చిమ బెంగాల్ నుంచి వ్యాపారులు వచ్చి జనవరి, ఫిబ్రవరి నెలలో కొనుగోలు చేస్తారు. ప్రస్తుతం అంత ఉధృతంగా లేకపో వడంతో రైతులు రూ.6వేలకు అమ్మేందుకు సిద్ధపడుతున్నారు. ఎకరంకౌలు రూ.10వేల నుంచి రూ.15 వేల వరకు ఉండగా పెట్టుబడి రూ.25వేల వరకు అవుతుం దని, దిగుబడి తక్కువగా రావటంతో, ఎకరానికి పదివేలపైన నష్టం వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో రైతులు ఒక్కొక్కరు 10 నుంచి 20 ఎకరాల వరకు జూట్ పంటను సాగుచేసిన రైతులు ఉన్నారు. ప్రభుత్వం జూట్‌కు మద్దతుధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టిన లారీ

విశాలాంధ్ర-కొల్లూరు : ప్రైవైట్ పాఠశాల వ్యాన్ ను అతి వేగంగా దూసు కొచ్చిన లారీ డీకొట్టిన సంఘటన కొల్లూరు మండల పరిధిలోని క్రాప అడ్డరోడ్డు సమీప ంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కొల్లూరుకు చెందిన ఓ ప్రైవైట్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు మంగళవారం విద్యార్థులను ఎక్కిం చుకొని పాఠశాలకు వస్తుంది. కొల్లూరు శివారు బోసునగర్ వద్ద విద్యార్థులను ఎక్కించుకునేందుకు రోడ్డు పక్కన వ్యాన్ ఆపిన సమయంలో తెనాలి వైపు నుంచి వస్తున్న లారీ ఎదురొస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి స్కూల్ వ్యాన్ వెనుక భాగంలో ఢీకొట్టింది. ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు, ఓ టీచర్ స్వల్ప గాయాలకు గురైనట్లు పాఠశాల యాజమన్యం తెలిపారు. చిన్నపాటి గాయాలకు గురై ఆందోళనకు గురైన విద్యార్థులను కొల్లూరులోని ఓ ప్రవేటు వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందజేసినట్లు యాజమాన్యం పేర్కొంది.

పింఛన్‌దారులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర – నిజాంపట్నం : మండలంలో రూ.15 వేలు పింఛన్ తీసుకునే (మంచానికి పరిమితమైన) 15 మంది దివ్యాంగుల పింఛన్ దారులకు కూచిన పూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ ప్రణవి ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరు నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం డాక్టర్ బి.శ్రీనివాసరావు, డాక్టర్ జయకృష్ణ, వైద్య సిబ్బంది కలిసి పింఛన్‌దారుల ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారు పింఛన్ తీసుకునేందుకు అర్హులో కాదో అని కాంఫిడెన్షల్ రిపోర్టును తయారు చేశారు. రిపోర్టును జిల్లా అధికారులకు అందజేస్తున్నట్లు వైద్య బృందం తెలిపారు. వారి వెంట ఎంపీహెచ్‌ఈఓ సాంబశివరావు, ఎంపీహెచ్ ఎస్ మురళి, ఎంఎల్హెచ్పి, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పర్చూరు: హెచ్‌ఎం పీవీ వైరస్‌పై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సోమేశ్వరదేవి తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు వైద్యశాల డైరెక్టర్ మామిడిపాక హరి ప్రసాద్ ఆధ్వర్యంలో మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లా డుతూ దేశంలో వైరస్ కేసులు నమోదైనందున ప్రజలు మాస్కులు ధరించా లని, షేక్ హ్యాండ్‌లు ఇవ్వరాదని, చిన్నపిల్లలు, వృద్ధులుకు జలుబు, దగ్గు, జ్వరము ఉన్న ఎడల వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యశాలలో ఉన్న రోగులకు, సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు శానిటైజర్లను, మాస్క లను, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జూపూడి మార్క్ కొత్తూరి వెంకటేశ్వరరావు, కంభం మార్క్ ఇతరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

విశాలాంధ్ర – వేమూరు : మండ లంలోని జంపని గ్రామానికి చెందిన షేక్ జాన్‌బి ఊపిరితి త్తుల సంబంధిత వ్యాధితో బాధ పడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిమిత్తం బాధితురాలికి సీఎం సహాయనిధి ద్వారా ఎల్ఒసి రూపంలో రూ.3,68,799 లు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఎం సహాయనిధి అందుకున్న బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సైన్స్ ఫెయిర్ విజేతలకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-చీరాల : ఇటీవల పాఠశాల స్థాయిలో జరి గిన సైన్స్ ఫెయిర్ పోటీలలో చీరాలలోనికస్తూరిబా గాంధీ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు ప్రోత్సాహక బహుమ తులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణమోహన్ రావు అందించారు. ప్రోత్సాహక బహుమతులు పొందిన వారిలో హాస్యశ్రీ, గీతాశ్రీ, రీమా రుకయ, సాయి సిరి వర్షిని, హిమప్రియ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కావూరులో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర – చెరుకుపల్లి : పొలం పిలుస్తోంది కార్య క్రమం ద్వారా రైతులకు విలువైన సమాచారం అందిం చడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అవ్వారు మహేష్ బాబు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఆరుంబాక కావూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం డిడిఏ ఎం.విజయ నిర్మల సహాయ వ్యవసాయ సంచాల కులు ఆరు విజయబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రస్తుతం అపరాలలో కలుపు యాజ మాన్యం వేరుశనగలో కలుపు ఎరువుల యాజమాన్యం గురించి తెగుళ్ల నివారణ చర్యల గురించి వివరించారు. వేరుశనగ విత్తిన వెంటనే గాని లేదా ఒకటి నుండి రెండు రోజుల లోపు ఫెండిమి దాలిన్ 30శాతం ద్రావణం ఒక లీటరు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాల న్నారు. విత్తిన 20 రోజులలో కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే ప్రాపక్విజ్ ఫాప్10శాతం ద్రావకం 250 ఎంఎల్ ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దాసరి మాధవి, తిరుపతమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

బీసీల రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - పర్చూరు : బీసీ, ఈ బీసీ లోన్ల కొరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. బ్యాంకు లింక్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీం క్రింద లోన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. బీసీ-ఏకు3, బీసీ-బికి1, బిసి-డికి 8, బీసీ-ఈకి13 యూనిట్లు ఉన్నట్లు చెప్పారు. దీంతో పాటుగా రెండు జనరిక్ మందుల షాపుల్లో ఒకటి బీసీ-బీకి, మరొకటి బీసీ-ఈకి కేటాయించి నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా బ్యాంకు లోన్ ఇస్తారని చెప్పారు.ఈ బీసీ లోన్‌లకు సంబంధించి మండలంలో మొత్తం 15 యూనిట్లు మంజూరు అన్నట్లు పేర్కొన్నారు.ఇందులో ఈ బీసీ-1,రెడ్డి-3,కమ్మ-8,ఆర్యవైశ్య-2, బ్రాహ్మణ-1 యూనిట్లు ఉన్నాయని తెలిపారు.

- దరఖాస్తు షెడ్యూలు : జనవరి 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు.17 తేదీ నుండి 19వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుందని అలాగే 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ ఉంటుం దని తెలిపారు. 26వ తేదీ నుండి 27వ తేదీ వరకు సరిగ్గా లేదు దరఖాస్తులు తిరస్కరణ ఉంటుందని, 50శాతం సబ్సిడీ పైలోన్‌లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

నేటి నుంచి బీసీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలి

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబురావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మండలం లోని బీసీ, ఈడబ్ల్యుయస్ బ్యాంకు లింక్డ్ రాయితీ రుణాలు ఆన్లైన్ పోర్టల్ దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.బాబురావు తెలిపారు. మండల పరిధిలోని బీసీఏ, బి, డీఈ, ఈడబ్ల్యుయస్ పరిధిలోని రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కులాలకు చెందిన లబ్ధిదారులు దరఖాస్తులు చేయాలన్నారు. ఈ నెల 8వ తేది నుంచి 16వ తేదీ వరకు ఓ.బి.ఎం.ఎం.ఎస్ ఆన్లైన్ పోర్టల్ నందు బాపట్ల మం డల పరిధిలోని బీసీ లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. బీసీ బ్యాంకు లింక్డ్ స్కీం క్రింద 40 యూనిట్లు, ఈడబ్ల్యు యస్ బ్యాంకు లింక్డ్ క్రింద 24 యూనిట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అర్హులు అయినా వారు ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రబీలో పంటల నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-కొల్లూరు : రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంటలను రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కొల్లూరు మండల వ్యవసాయశాఖాధికారి ఆర్.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొల్లూరు మండల పరిధిలోని ఈపూరు, కొల్లూరులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించారు. జొన్న, మొక్కజొన్న పంట ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే అవకాశం ఉన్నందున ప్రతి రైతు నిర్లక్ష్యం వహించకుండా తాము సాగు చేసిన పంటల నమోదుతోపాటు, ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. రబీ సాగుకు అవసరమైన డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

బొడ్డువానిపాలెం, మేదరమెట్లలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - కొరిశపాడు : బొడ్డువాని పాలెం మేదరమెట్ల గ్రామాలలో పంట పొలాలను కాపాడు కోవాలని రబీ సీజన్లో వేసిన పంటలను చీడపీడల నుండి రక్షించుకోవాలని మోతాదులో శాస్త్రవేత్తల సలహాలు మేరకు పిచికారి చేసిన మందులను వాడుకోవాలని అద్దంకి సంచాలక సహాయక వ్యవసాయ అధికారి కే.ధనరాజ్ రైతులకు తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాస రావు మాట్లాడుతూ వేసిన పంట చేతికి వచ్చేదాకా తగు జాగ్రత్తలు పాటించేందుకు గ్రామస్థాయి వ్యవసాయ సహాయకులు అందు బాటులో ఉంటారని వారిని సంప్రదించి సూచనలు సలహాలు తీసుకొని సాధించాలని లాభదాయిక పంటలతో రైతులు పండుగ వేళల్లో సంతోషంగా ఉండాలని రైతులను కోరారు. కార్యక్రమంలో అద్దంకి మార్కెట్ కమిటీ బాలకృష్ణ, వ్యవ సాయ గ్రామ సహాయకులు శిరీష, హసీనా, సంతోష్, రైతులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో

మధ్యాహ్న భోజనం అమలు

- ఇంటర్ బోర్డు చైర్మన్ కృతిక శుక్లకు వినతి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ చదువుతున్న విద్యార్థు లకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో కూడా ఏర్పాటు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ జూని యర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు గారపాటి పుష్పరాజు అన్నారు. మంగళ వారం ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు గారపాటి, జనరల్ సెక్రెటరీ చావా రామారావుల ఆధ్వర్యంలో ఇంటర్మీడి యట్ బోర్డ్ కమిషనర్ కృతిక శుక్ల చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర స్టూడెంట్ కిట్లను అందజేసి మధ్యాహ్నం భోజన పథకాన్ని కూడా అమలు చేయాలని కమిషనర్‌ను కోరారు. దీనిపై స్పందించిన ఇంటర్ బోర్డు కమిషనర్ తమరు చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి పుష్ప రాజు ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన : ఎస్సై అనిల్ కుమార్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు వాటికి సంబంధించి శిక్షలపై విద్యార్థి దశనుండే అవగాహన కలిగి ఉండాలని ఎస్సై టి.అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పలు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కంప్యూటర్ పరిజ్ఞానంతో అతి తెలివితేటలు గల కొందరు వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అలాంటి వారికి చట్టంలో పెద్ద శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే ఈవిటీజింగ్ పై మోజుతో కొందరు విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో జూనియర్లను వేధిస్తున్నారని అలాంటి వారిపై ఫిర్యాదు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు.అలాగే మైనర్లైన విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపితే భారీ జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ మాత్రమే వాహనదారున్ని ప్రమాదం నుండి కాపాడుతుందని అదే వాహనంపై ఇంకొకరు ప్రయాణిస్తున్నప్పటికీ వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. విద్యార్థి దశ నుండే వీటిపై అవగాహన పెంచుకొని నేరాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలుకల ముందు తిని బాలుడి మృతి

విశాలాంధ్ర - కొరిశపాడు : మేదరమెట్ల తమ్మవరం రోడ్డులోని వాటర్ ట్యాంక్ దగ్గర నివసిస్తున్న దుర్గారావు కొడుకు నాగరాజు 2 ఏళ్ల బాలుడు ఎలుకల పేస్టు తిని అపస్మారక స్థితిలో రోడ్డు పక్కన పడిపోయాడు. గమనించిన తండ్రి దుర్గారావు ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కు తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళ వారం ఉదయం బాలుడు మృతిచెందాడు. సమాచారం మేరకు మేదర మెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలసిన 'గొట్టిపాటి'

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకపూడి పాపారావును కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ మర్యాద పూర్వకముగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.బాపట్ల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా నియో జకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకృష్ణ మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అభి వృద్ధిలో రాణించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యలో ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని గొట్టిపాటి తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్, ఎంపీటీసీ తనిఖీ

విశాలాంధ్ర-పొన్న లూరు : మండలంలోని కే అగ్రహారం గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, ఎంపీటీసీ రామాంజనేయులు తనిఖీ చేసి పరిశీలించారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మీకు సకాలంలో అందకపోతే మా దృష్టికి తెచ్చినట్లయితే సంబంధించిన అధికారులతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, సూపర్వైజర్ రమాదేవి గర్భిణీ స్త్రీలు విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ్‌వాది పార్టీ బాపట్ల జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సమాజవాది పార్టీ సెంట్రల్ ఆఫీస్ లక్నోలో యూపీ మాజీ ముఖ్యమంత్రి సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ బాపట్ల జిల్లా సమాజవాది పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.పార్టీ జాతీయ ప్రతినిధుల సమక్షంలో 2025 జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారని జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు తెలిపారు. అఖిలేష్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకి, జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారని మేధ శ్రీనివాస రావు అన్నారు. అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరా లుగా సమాజ వాది పార్టీ జిల్లా క్యాలెండర్‌ను రూపొందిస్తున్న సమాజ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాస రావు సహకరిస్తున్న ప్రకటనదారులు సమాజవాది పార్టీ నాయకులు సానుభూతి పరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు త్వరలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా బాపట్ల జిల్లా పర్యటన వివరాలు తెలియజేస్తా నని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు వడ్డమూడి వెంకట భాస్కరరావు, గొర్ల ఏడుకొండలు, యెల్లావుల సోహిత్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ స్టడీ అవర్స్ పరిశీలన



విశాలాంధ్ర - బేస్తవారి పేట : స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను ఎంఈఓ సీవీ రమణారెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి భయపడకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి రోజూ స్టడీ అవర్స్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు కర్నాటి తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : బీసీ యాక్షన్ ప్లాన్ 2024-25 పరిధిలో ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, బ్యాంకర్లను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా బ్యాక్వర్డ్ క్లాసెస్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బీసీ యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబీఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం అమలుపై ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకంలో భాగంగా పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించేలా జిల్లాకు 1,195 యూనిట్లు, అలాగే ఆర్థికంగా వెనుకబడిన కులాలకు (ఈడబ్ల్యూఎస్) సంబంధించి ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద జిల్లాకు 483 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. అలాగే నిరుద్యోగ యువ కులకు రాష్ట్ర ప్రభుత్వం జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతోందని, యూనిట్ కాస్ట్ 8 లక్షల రూపాయలు ఉండగా, సబ్సిడీ 4 లక్షల రూపాయలు, బ్యాంకు రుణం 4 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాకు సంబంధించి బిసి యాక్షన్ ప్లాన్ కింద 24 జనరిక్ మెడికల్ షాప్‌లు, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు సంబంధించి ఈడబ్ల్యూఎస్ యాక్షన్ ప్లాన్ కింద 85 జనరిక్ మెడికల్ షాప్‌లు మంజూరు కావడం జరిగిందని, అర్హత కలిగిన బిసి, ఈబీసీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరిక్ మెడికల్ షాప్‌ల ఏర్పాటుపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ సైట్ ఓపెన్ కావడం జరుగుతుందని, మీసేవ, సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఎల్.డి.ఎం రమేష్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

మిట్టపాలెంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని మిట్టపాలెంలో గ్రామ రెవెన్యూ సదస్సు శుక్రవారం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రారం భించారన్నారు. అందుకు కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, శ్యామల వెంకటేశ్వర్లు, గాయం రామిరెడ్డి, మాసేపోగు ఎర్రయ్య, వీఆర్వో, దేవదాయ శాఖ ఈవో శంకర్, అంగన్వాడీ టీచర్స్, మహిళలు, అర్జీదారులు నాయకులు, పాల్గొన్నారు.

పంటలలో సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : కంది, వరి, శనగ, పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ రైతులకు సూచించారు. మంగళ వారం మండలంలోని మొగులూరు నాగిరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కంది, శనగ వరి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు కందిలో ఆకు చుట్టుపురుగు ఉండటంవల్ల పూత పిందె కాయ ఆకులను చుట్టుగా చుట్టి కంది పంటను గుల్లగా చేస్తుందన్నారు. ప్రతి రైతు ఎన్ పి ఎస్ ఎస్, ఏపీలను ఏ విధంగా వినియోగించుకోవాలో తెలిపారు. ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని, ఈనెల 15 వరకు ఇన్సూరెన్స్ ఉన్నందున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీఏఏలు ఈశ్వర్‌రెడ్డి, యాసిన్, ఏఈఓ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే నైతిక విలువలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలికలకు నైతిక విలువలపై, బాల్య వివాహాలు నివారణపై, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణపై కంభం ఎస్సై బి నరసింహారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనంలోనే నైతిక విలువలు అలవర్చుకోవాలని నైతిక వికాసం సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ఏదైనా ఒక పని చేస్తున్నప్పుడు ఈ పని ఎందుకు చేస్తున్నామని అనిపించాలని, తప్పు ఒప్పు, సరైనది సరికానిదనీ, చేయదగినది చేయకూడనిది, న్యాయం అన్యాయం మధ్య గల తేడాలను గుర్తించగలగడం, విచక్షణ కలిగి ఉండాలని దానినే నైతికత సామర్థ్యం అంటారన్నారు. వికాసం ఒక దీర్ఘ కాల ప్రక్రియ అని, ప్రతి విద్యార్థి మంచి అలవాటులతో మంచిగా చదువుకోవాలన్నారు. కొందరు నేను ఇంజనీర్ కావాలని, డాక్టర్ కావాలని, టీచర్ కావాలని సినిమా హీరో కావాలనే ఆశలతో కలలు కంటూ ఉంటారు. ఏ చదువు చదివిన న్యాయంగా, నీతి నిజాయితీగా, అణుకువ కలిగిన విద్యార్థిగా, ఒక మంచి ఆలోచనలతో, మనిషిగా జీవించాలనే లక్ష్యాన్ని లక్ష్యంగా ఆరంభిస్తే నూతన సమాజాన్ని ఆహ్వానించవచ్చునన్నారు. పిల్లలపై, మహిళలపై హింస నివారణకు ప్రతి ఒక్కరూ చైతన్యం కలిగి ఉండేలా వ్యవహరించాలన్నారు, పాజిటివ్ థింకింగ్ కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల నివారణ పై అందరూ బాధ్యత వహించాలన్నారు. బాలికకు 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాత, బాలుడికి 21 సంవత్సరం వయస్సు పూర్తిగా నిండిన తర్వాతనే వివాహాలు జరిపించాలన్నారు. అలా కాకుండా బాలికలకు వివాహం జరిపించాలని నిర్ణయం తీసుకున్న ప్రతి ఒక్కరూ చట్టరీత్యా శిక్షకు గురవుతారని బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం శిక్ష తప్పదని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమూల్య, ఉపాధ్యాయిని సిబ్బంది విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా బొట్ల సుబ్బారావు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలులోని వైసీపీ కార్యాలయం నందు మంగళవారం జిల్లా నూతన వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా బొట్ల సుబ్బారావును నియమాకం చేశారు. పదవి రావడానికి కారుకులైన వైసీపీ నాయకులు మాజీ మంత్రి బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ మేరుగా నాగార్జున ను మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సత్కరించారు. సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వైసిపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఏఎంసి చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి సంతనూతలపాడు నాగులుప్పలపాడు మండలాల వైసీపీ అధ్యక్షుల్లు దుంపా చించిరెడ్డి పి శివన్నారాయణ వైసీపీ నాయకులు వి కోటిరెడ్డి పి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ యువ నేత ఇడమకంటి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాళ్లూరు : టీడీపీ యువ నాయకుడు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి మంగళవారం తాళ్లూరులో ఎస్సీ కాలనీకి చెందిన పులుగు చిన మోషకి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ల ఆదేశాల మేరకు చినమోషను పరామర్శించి ఆర్థిక సాయం అందించినట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. త్వరగా కోలుకుని యథా జీవన స్థితికి రావాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆకాంక్షించి నట్లు చెప్పారు. ఎస్సీ కాలనీ టీడీపీ నాయకుడు నాదేండ్ల శ్రీనివాసరావు ఉన్నారు.

మండల వైసీపీ కన్వీనర్ పదవికి పోటాపోటీ

రేసులో దుద్దుగుంట మల్లికార్జున, కాటా మాధవరావు, గద్దం మాల్యాద్రి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండల వైయస్సార్సీపీ కన్వీనర్ పదవికి దుద్దిగుంట మల్లికార్జున్ రెడ్డి, కాటా మాధవ, గద్దం మాల్యాద్రి రేసులో ఉన్నట్లు మండల వైసీపీ నాయకులు అనుకుంటున్నారు. గత వారం సింగ రాయకొండ వైసీపీ కార్యాలయంలో కన్వీనర్ పదవికి మల్లి కార్జున్ రెడ్డి, మాధవ, మాల్యాద్రి పేర్లను ప్రస్తావించగా కొండపి నియోజవర్గ ఇంచార్జ్ సురేష్ బాబు సమక్షంలో పొన్నలూరు మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు కన్వీనర్ పదవిపై సురేష్ బాబు సమక్షంలో మంతనాలు జరిపారు. కన్వీనర్ పదవి ఎవరికి దక్కినోని మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. దుద్దిగుంట మల్లికార్జున రెడ్డి పెదరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి , కాటా మాధవ చెరుకూరు గ్రామానికి చెందిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, గద్దం మాల్యాద్రి పొన్నలూరు గ్రామానికి చెందిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వీళ్ళు ముగ్గురిలో ఎవరికి మండల కన్వీనర్ వస్తుందని మండలంలోని నాయకులు ఎదురుచూస్తున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్, చిన్న మసీదు వీధి వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వాహనదారులను, షాప్ యజమానులను గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ మందలించారు. రోడ్డుకు ఇష్టానుసారంగా అడ్డంగా పెట్టిన వాహనాలను తొలగింప చేశారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ అత్యధికంగా ఉన్న నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగా ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ సురేష్ ప్రజలను వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని స్థానిక దుఖాణదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలు...

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఎంత కష్టమో అందరికీ తెలిసిందే. లక్షల మందితో పోటీపడి ఉద్యోగం సాధించడం ఆషామాషీ కాదు. కానీ మండలంలోని శింగరపల్లి గ్రామానికి చెందిన కామునూరి విజయకుమార్ ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని రెండు ఉద్యోగాలు సాధించాడు. ఇప్పటికే పోలీసు ఉద్యోగం సాధించి విధులు నిర్వర్తిస్తూనే తన లక్ష్యమైన గ్రూప్-4 లో తాజాగా ఉద్యోగం సాధించి ఔరా అనిపించాడు. శింగరపల్లి గ్రామానికి చెందిన కాము నూరి చంద్రమోహన్, జ్యోతి దంపతులకు ముగ్గురు కుమారులు కాగా మొదటి కుమారుడైన కామునూరి విజయ కుమార్ గ్రామీణ ప్రాంతంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించాడు. పాఠశాల విద్య మొదలైనప్పటి నుంచి విజయకుమార్ టాపర్. తన ప్రాథమిక విద్యను తెలంగాణ రాష్ట్రంలోని ఉప్పల్ ఐకాన్ పబ్లిక్ స్కూల్లో 9.2 శాతం మార్కులతో, ఇంటర్మీడియట్‌ను ఒంగోలు ప్రతిభ జూనియర్ కళాశాలలో 973 మార్కులతో, బీటెక్ తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్‌లో 76 శాతం మార్కులతో పూర్తి చేశాడు. కాగా గత ఏడాది నవంబర్లో మొదటి ప్రయత్నంలోనే అతనికి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం రావడంతో భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తుండేవాడు. ఆ ఉద్యోగం పొందిన నెలరోజుల వ్యవధిలోనే తాజాగా టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-4 లోను 12వ ర్యాంకుతో జూని యర్ అసిస్టెంట్ ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికై తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లాలో విధుల్లో చేరాడు. నెలరోజుల వ్యవధిలోనే విజయ్ కుమార్ ఏకంగా రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి



విశాలాంధ్ర-గిద్దలూరు : సమస్యలు ఎదురైతే సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలి తప్ప దాడులు చేసుకోవడం సరైన విధానం కాదని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దాడులు చేయడం సరైన విధానం కాదని ఈ దాడులను తాము ఖండిస్తున్నామన్నారు. బిజెపి నాయకులు రమేష్ బిదూరి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై చేసిన వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ నేతలు వివరణ తీసుకోవాలి అవసరమైతే మాటలు వెనక్కు తీసుకోవాలని కోరాలే తప్ప కార్యాలయాలపై దాడులు చేయడం కరెక్ట్ కాదన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలని అన్నారు ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విశాలాంధ్ర దినపత్రిక 73 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ కార్మిక, కర్షక రైతు పక్షపాతిగా ఉద్యోగులకు అండగా పనిచేస్తున్న విశాలాంధ్ర దినపత్రిక 2025 నూతన సంవత్సరను ఎంపీడీవో బి.బాబురావు ఆవిష్కరించారు. 73 సంవత్సరాలుగా విశాలాంధ్ర దినపత్రిక ప్రజలకు వార్తల ద్వారా సహకారాలు అందిస్తూ రైతుల పక్షపాతిగా, ప్రజల సమస్యలకు అండగా నిలిచిన పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అన్నారు. ఈవోపీఆర్‌డీ పోలీస్ శరత్ బాబు, పంచాయితీ కార్యదర్శి పల్నాటి(శ్రీరాములు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

9న హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బండ్లమ్మ, భగలాముఖి అమ్మవారి దేవస్థానము, శ్రీలిం గోద్భవ స్వామివారి దేవస్థానము, శ్రీచెన్న కేశవ స్వామి వారి దేవస్థానము గల కానుక హుండీలను ఈ నెల 9వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు దేవదాయ శాఖ కమిషనర్ గుంటూరు ఆదేశాలకు మేరకు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ బాపట్ల వారి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్య క్రమం జరుగుతుందని దేవదాయ శాఖ ఈవో జి.నరసింహమూర్తి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్డిఎఫ్సి పొన్నూరు బ్రాంచ్ మేనేజర్ వారి సిబ్బందితో జరుగుతుందన్నారు. దేవదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, చందోలు గ్రామ పంచాయతీ అధికారులు హాజరుకావాలని కోరారు.

యడవల్లి, గంటవానిపల్లిలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మిరప, మొక్కజొన్న, బత్తాయి, మినుము పంటలను సందర్శించి, రైతులకు ఎంపి ఎస్ ఎస్అప్ గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య కుమార్, సంధ్య బాయి, మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జునరెడ్డి రైతులు పాల్గొన్నారు.

సీఎల్ఆర్ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆన్‌లైన్ క్లాసులు

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని సిఎల్ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు స్కిల్ డెవలప్‌మెంట్ ఆన్‌లైన్ క్లాస్ నిర్వహించడం జరిగింది. కళాశాల కంప్యూటర్స్ అధ్యాపకులు గుండాల ముక్తేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా స్కిల్ డెవలప్‌మెంట్ తరగతులు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ నైపుణ్య శిక్షణ తరగతులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్ఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సయ్యద్ షా అలీ భాష, స్కిల్ డెవలప్మెంట్ సెక్రటరీ నదన్ బాబు, కళాశాల అధ్యాపక బృందం భూపని నారాయణ, ఏనుగుల రవికుమార్, ముతకపల్లి శ్రీనివాసరెడ్డి, షేక్ షరీఫ్, పివి ఆంజనేయులు, దేవరకొండ అరుణ, బ్యుల, వనజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత జీవితం, ప్రజా జీవితం వేరు..

- ప్రైవేటు పార్టీల్లో జల్సా చేయటం తప్పేమీ కాదు
- ప్రజా జీవితంలో ఎప్పటికీ నేను తప్పు చేయను
- ఎంపీ, ఎమ్మెల్యే మధ్య గ్యాప్ లేదు
- బాపట్ల అభివృద్ధిపైనే నా దృష్టి

విశాలాంధ్ర - బాపట్ల : నా వ్యక్తిగత జీవితం ప్రజా జీవితం రెండు వేరు వేరు అని నా స్నేహితులతో ప్రవేటు పార్టీల్లో పాల్గొని సరదాగా గడిపితే తప్పే ంటి అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా జీవితంలో నేను ఎప్పటికి తప్పు చేయనని ఇచ్చిన మాట ప్రకా రం ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరిలో వ్యక్తిగత జీవితం సంతోషంగా ఆనం దంగా స్నేహితులతో గడపాలని భావిస్తుం టారని దానిని తప్పు పట్టడం మంచి పద్ధతి కాదన్నారు. నా స్నేహితుడి ప్రవేటు పార్టీకి హాజరైన నేను సరదాగా వారితో పాటు మద్యం తీసుకుని గడిపితే తప్పు జరిగినట్లు భావిం చటం సరికాదన్నారు. నేను ఎక్కడ కూడా అసభ్య ంగా గడపలేదన్నారు. త్వరలో నా కుమారుడు వివాహం చేయబోతున్నాని నృత్య ప్రదర్శన ఉంటుందని ఆ కార్యక్రమంలో తండ్రిగా సంతోషంగా డ్యాన్స్ వేయటం నాకు సరదా ఆ సరదా తీర్చుకుం టానన్నారు. ఒకరి వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం చూడకుండా ప్రజా జీవితంలో ఏలా ఉంటు న్నాననే విషయం బేరీజు చేసుకోవాలన్నారు. నా ప్రజా జీవితంలో మంచి వ్యక్తిగా ఉంటున్నాని బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి దిశగా ఆలోచన చేస్తున్నా న్నారు. సమాజంలో పది మందికి మంచి చేయా లని దిశగా నా ఆలోచన ఉంటుందన్నారు. బాపట్ల నియోజకవర్గానికి సంబంధించి వివిధ శాఖల ద్వారా 37 శాఖల నుంచి అభివృద్ధి పనులకు శ్రీకా రం చుట్టబోతు న్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్‌కు సంబంధించి నూతన పాలసీల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములు అన్యక్రాంతం జరుగుతున్నాయని వాటిని వెలికితీస్తున్నామన్నారు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములు ఆక్రమించి ప్రవేటు భూముల్లో కలుపుకుంటు న్నారని వాటిని సహించబోమన్నారు. కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని రోడ్లు వేస్తున్నా రని వాటిపై నిఘా ఉంచామన్నారు. మంచికి సహకరిస్తానని చెడు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే సహించబోమన్నారు.

– బాపట్ల ఎంపీ తన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన మధ్య దూరం ఉందని వర్గాలు ఉన్నాయని వస్తున్న వార్తలో ఎటువంటి వాస్తవం లేదన్నారు.మ మధ్య ఏమైనా ఉంటే మేము చర్చించుకుంటున్నా మ న్నారు. ఇరువురంబాపట్ల నియోజకవర్గ అభి వృద్ధి కోసం పాటుపడు తు న్నామన్నారు. ఇద్దరం కలిసి ఉన్నామని లేనిపోని అపోహలు సృష్టించి బాపట్ల అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దన్నారు. బాపట్ల ఏరియా వైద్యశాలలో శవాగారంలో ఫ్రీజ ర్లు అవసరమని దాతలు సహకరించవచ్చు న్నారు. బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో 2014 నుంచి 2024 వరకు ఎటువంటి అక్కౌంట్ లేకుండా రాజకీయ నాయ కులు అద్దెలు తీసుకుంటూ చేస్తున్నారు. గత 30వ తేదీతో సమయం ముగిసిందన్నారు. కోర్టుకు వెళ్లగా ఖాళీ చేసేందుకు ఒప్పుకు న్నారని 3 నెలలు సమయం కావాలని అడిగార న్నారు. 300 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు స్థలం అవసరం ఉందని అందులో భాగంగా ఖాళీ చేయించ నున్నట్లు తెలిపారు. అత్యాధునాతన పరికరాలతో ఆసుపత్రిలో వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.

వసతి గృహ విద్యార్థులకు ప్రతి నెల వైద్య పరీక్షలు

- కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతి నెల తప్పనిసరిగా పరిశీలించి విద్యార్థులకు వైద్యాధి కారులు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. వెల్ఫేర్ హాస్టల్స్ రెసిడెన్షియల్ స్కూలు తప్పనిసరిగా ప్రతి మెడికల్ ఆఫీసర్ ప్రతినెల విజిట్ చేయాలని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి రెండు రోజులకు ఒకసారి హాస్టలను విజిట్ చేసి హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా మున్సిపాలిటీ వాళ్ళు చూసుకోవాలన్నారు. 104 వాహన వెళ్ళినప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టల్ తప్పనిసరిగా చూడాలని హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి మహిళా పోలీసులను హాస్టల్స్ ను పర్యవేక్షించాలన్నారు.

సైబర్ నేరాల పై అవగాహన

విశాలాంధ్ర - నిజాంపట్నం : సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నిజాంపట్నం ఎస్సై కె.తిరుపతిరావు సూచించారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మంగళవారం నిజాంపట్నంలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్, మత్తు పదార్థాల నిర్మూలన,మహిళలు చిన్నపిల్లల పట్ల జరుగుతున్న నేరాలు,బాల్య వివాహాల నిర్మూలన,హెల్మెట్ యొక్క ప్రాధాన్యత,రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు.రోజురోజుకు సైబర్ మోసాలు పెరుగుతున్నాయని,ప్రజలు అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు. చదువుకునే విద్యార్థులు ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ లాంటివి చేయకూడద న్నారు. యువత డ్రగ్స్,మత్తు పదార్థాలకు బానిస కావద్దని,డ్రగ్స్,మత్తు పదార్థాల వాడకం ద్వారా ఆ వ్యక్తి జీవితం పైనే కాకుండా కుటుంబం పైన కూడా డ్రగ్స్, మత్తు పదార్థాల ప్రభావం ఉంటుందన్నారు.కనుక డ్రగ్స్,మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని విద్యార్థులకు సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు.తాగి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుంద న్నారు.విద్యార్థులందరూ ఈ విషయాలపై అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉండాలని అలాగే తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు అవగాహన కల్పించాలని ఎస్సై సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.